మంగళవారం 03-09-2024

# ముందడుగు

సంపుటి: 1, సంచిక: 444 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

దినపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచేయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616

email: mundadugu111@gmail.com

World Health Organization

రోడ్డు ప్రమాద మృతుల్లో సైక్లిస్టులు, పాదచారులే

మిగతా 2లో



5,625 మంది ఖైదీలకు ఒక్క వైద్యుడు

మిగతా 3లో



వరదల కారణంగా 481 రైళ్లు రద్దు

మిగతా 4లో



నిజాయితీపరుల సంఖ్య పెంచాలి

మిగతా 5లో

# ప్రతి ఎకరానికి రూ.10 వేల నష్ట పరిహారం

## ఈ సమయంలో మంత్రులంతా ప్రజల వద్దే ఉండాలి

సాయం చేసేందుకు విపత్తు బృందాలు ఏర్పాటు ■ ఖమ్మం వరద ప్రాంతాల్లో పర్యటించిన రేవంత్ రెడ్డి

ముందడుగు ఖమ్మం:

రాష్ట్రంలోని వరద బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుక్షణం అండగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఖమ్మంలో వరద ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం మంత్రులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంక్షోభ సమయంలో మంత్రులంతా ప్రజల వద్ద ఉండాలని, పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. "పంట నష్టం వివరాలు సేకరిస్తున్నాం.. నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి రూ.10వేలు చొప్పున పరిహారం ఇస్తాం. విపత్తులు వచ్చినప్పుడు సాయం చేసేందుకు రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో విపత్తు బృందాలు ఏర్పాటు చేస్తాం" అన్నారు.



### ఆపద సమయంలో ఇదేం రాజకీయాలు

"ఇప్పటి వరకు వరదల వల్ల రాష్ట్రంలో 16 మంది మరణించారు. రూ.5,430 కోట్లు నష్టం జరిగింది. వరద బాధితులు సర్వం కోల్పోయారు. వారికి ఆహారం, తాగునీరు, ఔషధాలు అందిస్తున్నాం.

మిగతా 2లో



# వర్షాలకు 16 మంది మృతి

## ఎనిమిది జిల్లాలలో తీవ్ర ప్రభావం

సమీక్ష నిర్వహించిన మంత్రి శ్రీధర్‌బాబు

ముందడుగు తెలంగాణ:


తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరిపి లేని వర్షా లకు దెబ్బతిన్న ప్రాంతాలపై అధికారులతో సమీక్షించినట్లు తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఎనిమిది జిల్లాలపై తీవ్ర వర్ష ప్రభావం పడిందన్నారు. వర్షా లతో ఇప్పటివరకు 16 మంది మృతి చెందారన్న ఆయన.. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు.

"అధికారులంతా క్షేత్రస్థాయిలో ఉండి పరిస్థితులను సమీక్షించాలి. విద్యుత్తు, రహదారులను వెంటనే పునరుద్ధరించాలని కోరాం. రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ రెస్పాన్స్ బృందాన్ని ఏర్పాటు చేస్తాం. పది బృందాలను అత్యవసర పరిస్థితుల్లో వాడుకోవాలని నిర్ణయించాం. ప్రతిపక్ష నేతలు కూడా సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలి" అని విజ్ఞప్తి చేశారు.

రాజకీయ పార్టీలకు

# దూరంగా ఉండాలి

## రైతులకు సూచించిన సుప్రీం కోర్టు



ముందడుగు జాతీయం:

రైతుల సమస్యలపై పంజాబ్, హర్యానా మధ్య ఉన్న శంభూ సరిహద్దు వద్ద నిరసన చేపడుతున్న రైతుల సమస్యలను పరిష్కరించేందుకు సుప్రీంకోర్టు సోమవారం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. పంజాబ్, హర్యానా హైకోర్టు జడ్జి జస్టిస్ నవాబ్ సింగ్ ఆ కమిటీకి నాయకత్వం వహించనున్నారు. జస్టిస్ సూర్య కాంత్, ఉజ్వల్ భుయాన్

మిగతా 2లో

పరిమితి మించిన వేగంతో నడిపిన వాహనం

కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్‌కు

# ఈ-చలానా జారీ




ముందడుగు జాతీయం:

పరిమితి మించిన వేగంతో వాహనం నడిపినందుకు కేంద్రమంత్రి, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాసవాన్ వాహనానికి ఈ-చలానా జారీ అయ్యింది.

మిగతా 2లో

ముందడుగు
మంగళవారం,
03-09-2024,
హైదరాబాద్

# రోడ్డు ప్రమాద మృతుల్లో సైక్లిస్టులు, పాదచారులే

## సేఫ్టీ 2024 రిపోర్టు రిలీజ్ చేసిన డబ్ల్యూహెచ్ఓ

ముందడుగు జాతీయం:

రోడ్డు ప్రమాదాలపై ఎంత అవగాహన కలిగిస్తున్నా మృతుల సంఖ్య మాత్రం తగ్గడం లేదు. ఆగ్నేయాసియా దేశాల్లో 66 శాతం రోడ్డు ప్రమాద మృతుల్లో పాదచారులు, సైక్లిస్టులు, టూ లేదా త్రీ వీలర్ రైడర్స్ ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఇక ఇండియాలో అయితే టూ లేదా త్రీవీలర్ రైడర్ల మృతుల సంఖ్య అధికంగా ఉన్నట్లు డబ్ల్యూహెచ్‌వో తన నివేదికలో తెలిపింది. సేఫ్టీ 2024 రిపోర్టును డబ్ల్యూహెచ్‌వో రిలీజ్ చేసింది. ప్రపంచ వ్యాప్తంగా 30 శాతం రోడ్డు మరణాల్లో.. టూ లేదా త్రీవీలర్ యూజర్లే ఉన్నట్లు తెలిపింది. ఫోర్ వీలర్ మృతులు 25 శాతం ఉన్నట్లు పేర్కొన్నది. ఇక




పాదాచారులు మృతుల శాతం 21గా ఉన్నట్లు రిపోర్టులో వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల్లో 5 శాతం సైక్లిస్టులు కూడా ప్రాణాలు కోల్పోతున్నారు. ఇక భారీ, అతిభారీ వాహనాల వల్ల మృతిచెందే వారి సంఖ్య 20 శాతం ఉన్నట్లు రిపోర్టులో తెలిపారు. ఇండియాలో టూ, త్రీవీలర్ డ్రైవర్ల మృతుల సంఖ్య 45.1 శాతంగా ఉన్నట్లు డబ్ల్యూహెచ్‌వో తెలిపింది.

# ప్రతి ఎకరానికి రూ.10 వేల నష్ట పరిహారం

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కడికక్కడ పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశాం. ఈ వరదలను జాతీయ విపత్తుగా పరిగణించి నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరాం. దెబ్బతిన్న రోడ్లు త్వరగా పునరుద్ధించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇలాంటి సమయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. కష్టాల్లో ఉన్న ప్రజల వద్దకు వెళ్లడం కేసీఆర్ బాధ్యత. ప్రజలకు కష్టం వస్తే ప్రభుత్వం కంటే ముందు ప్రతిపక్ష నేతలే వెళ్తారు. కేటీఆర్ ట్విటర్ ద్వారానే మాట్లాడతారు. కేటీఆర్ అమెరికాలో ఉండి.. ఇక్కడ మంత్రులు పట్టించుకోలేదని కేటీఆర్ ఎలా చెబుతారు? ప్రజలకు కష్టం వచ్చినా కేసీఆర్ స్పందించరు.. పలకరించరు. భారాస నేతల వైఖరి వల్ల ప్రజలు ఇంకా ఇబ్బంది పడుతున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముందుకొచ్చి నైతిక మద్దతు ఇచ్చారు. విపత్తుల వేళ భారాస నేతలు ప్రజలకు చిల్లిగవ్వ ఇవ్వరు. వరద సమయంలో బురద రాజకీయాలు చేయడం సరికాదు" అని మండిపడ్డారు.

# రాజకీయ పార్టీలకు దూరంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం ఆ కేసును విచారించింది. వారంలోగా ఆ కమిటీ తొలి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ధర్మాసనం ఆదేశించింది.

రాజకీయ పార్టీలకు రైతులు దూరంగా ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. శంభు సరిహద్దు వద్ద ఉన్న బారికేడ్లను దశల వారీగా తొలగించేందుకు సంబంధిత అధికారులు మీటింగ్‌ను ఏర్పాటు చేయాలని సుప్రీం సూచించింది. ఢిల్లీలోకి ప్రవేశించేందుకు చూసిన పంజాబ్ రైతులను శంభూ బోర్డర్ వద్ద అడ్డుకున్న విషయం తెలిసిందే. అమలు కాని వాగ్దానాలను పట్టించుకోవద్దు అని కూడా రైతులకు సుప్రీం సూచించింది. ప్రత్యామ్నాయ ప్రదేశాలకు తమ నిరసనలను మార్చుకోవచ్చు అని ఆందోళనకారులకు కోర్టు చెప్పింది. రైతుల ఆందోళనలను రాజకీయం చేయవద్దు అని జస్టిస్ కాంత్ పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో కార్యాలయాన్ని ప్రారంభించిన ఎస్ ఇన్‌ఫ్రా



ముందడుగు హైదరాబాద్:

తెలంగాణ యూత్ ఐకాన్ 2021 డాక్టర్ స్రవంతి ఎల్లసిరి స్థాపించిన ఎస్ ఇన్ఫ్రా హైట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తెలంగాణ రియల్ ఎస్టేట్ ల్యాండ్‌స్కేప్‌లో కొత్త శకానికి గుర్తుగా హైదరాబాద్‌లోని సన్ సిటీలో అధికారికంగా తన ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించింది. ఎస్ ఇన్‌ఫ్రా హైట్స్ వ్యవస్థాపకురాలు మరియు సిఈఓ డాక్టర్ స్రవంతి ఎల్లసిరి, విజయవంతమైన డెంటల్ కెరీర్ నుండి ప్రముఖ పారిశ్రామికవేత్తగా మారారు. ఆఫ్‌లైన్ మరియు ఆన్‌లైన్ మార్కెటింగ్ వ్యూహాలలో నైపుణ్యంతో, రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త వెంచర్‌లను ప్రారంభించడం నాకు చాలా ఆనందంగా ఉంది" అని డాక్టర్ స్రవంతి ఎల్లసిరి అన్నారు. "ఎస్ ఇన్ ఫ్రా ఒకే హబ్‌లో ప్లాట్లు, ఫ్లాట్లు, విల్లాలు మరియు వాణిజ్య ఆస్తులతో సహా సమగ్రమైన రియల్ ఎస్టేట్ ఎంపికలను అందించడానికి కట్టుబడి ఉంది. వ్యక్తులు వారి రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు సంబంధించిన సమాచారంతో నిర్ణయాలు తీసుకునే దిశగా మార్గనిర్దేశం చేయడమే మా లక్ష్యం. అని ఆమె అన్నారు"



# వినూత్న కథాంశంతో నిర్మిస్తున్న పాన్ ఇండియా మూవీ

## దత్తాత్రేయను కలిసిన చిత్ర యూనిట్ సభ్యులు

హైదరాబాద్

కె.కె. పిక్చర్స్ బ్యానర్ లో కాశెట్టి కుమార్ నిర్మాతగా యం.వీ. సతీష్ కుమార్ దర్శత్వంలో ప్రొడక్షన్ నెం 1 చిత్రం తెలుగు, హిందీ తమిళ్ మలయాళం కన్నడ భాషల్లో పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతుంది. అదివారం హైదరాబాద్ రాజ్ భవన్, గవర్నరు బంగ్లాలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మర్యాదపూర్వకంగా చిత్ర యూనిట్ సభ్యులు కలిసారు. ప్రస్తుత నిర్మాణంలో ఉన్న ఈ చిత్రం విశేషాలు గురించి గౌరవ గవర్నర్ బండారు దత్తాత్రేయ పంచుకున్నారు. సనాతనవైదిక సంప్రదాయం రారున్న రోజుల్లో ఎలా ఉంటుంది? దేశము కోసం ధర్మం కోసం ప్రతి మనిషీ ఎమీ చెయ్యాలీ? ప్రస్తుతము నేటి యువత ధర్మం కోసం ఏమీ చేస్తున్నారు? నేటి ఆడపిల్లలు పై జరిగే అత్యాచారాలను ఎలా ఆపాలి మో.. ఆసక్తికర చిత్ర విశేషాలు దర్శకుడు యం.వీ. సతీష్ కుమార్ తెలియజేశారు. చాలా సంతోషము, మంచి ప్రయత్నం ఆని హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ చిత్ర యూనిట్ వారికి అభినందనలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత శ్రీ కాశెట్టి కుమార్, దర్శకుడు యం.వీ. సతీష్ కుమార్, నటుడు అంతన్నాగారి రాజేందర్, మిశాల చంద్రయ్య గారు, శిఖ విజయ్ తదితరులు పాల్గొన్నారు

## పరిమితి మించిన వేగంతో నడిపిన వాహనం

# కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్‌కు ఈ-చలానా జారీ

(మొదటిపేజీ తరువాయి)

అతివేగం కారణంగా అపరాధం విధించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం చిరాగ్ పాసవాన్ ప్రయాణిస్తున్న వాహనం బిహార్‌లోని హాజీపుర్ నుంచి చంపారన్‌కు వెళుతుండగా ఈ- చలానా జారీ అయినట్లు నివేదికలు పేర్కొన్నాయి. జాతీయ రహదారిపై పరిమితికి మించిన వేగంతో వెళుతుండగా.. దాన్ని గుర్తించిన ఈ-డిటెక్షన్ సిస్టమ్ ఆయన వాహనానికి ఆటోమేటిక్ చలానాను జారీ చేసినట్లు తెలుస్తోంది. అతివేగమే ఇందుకు ప్రధాన కారణమని నివేదిక పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ఆయన వాహనానికి రెండు వేల రూపాయల వరకు చలానా విధించారు. ఈ చలానాతో కేంద్రమంత్రికి సంబంధం లేదంటూ చిరాగ్ సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

### ఏమిటీ ఈ-డిటెక్షన్ సిస్టమ్..

అతివేగంగా వెళ్లడం, డాక్యుమెంట్ లోపాలను సులువుగా ఈ- డిటెక్షన్ గుర్తిస్తుంది. ఈ సిస్టమ్ బిహార్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తోంది. ఆటోమేటిక్ చలానాల జారీ కోసం అన్ని టోల్ ప్లాజాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసింది. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానాలు విధించేందుకు ఈ సిస్టమ్‌ను ఆగస్టు నుంచి అమలు చేస్తోంది. వాహనాల ఫిట్‌నెస్, కాలుష్య, డాక్యుమెంట్ లోపాలు, అతివేగంగా వెళ్లినప్పుడు చలానా జారీ అవుతుంది, అది నేరుగా ఆ కారు యజమాని మొబైల్ ఫోన్‌కు సందేశం రూపంలో వెళుతుంది.

ముందడుగు
మంగళవారం, 03-09-2024, హైదరాబాద్

# ఒక్క వ్యక్తే 41 మంది పోలీసులను గాయపర్చారా..?

## బెంగాల్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు పలు ప్రశ్నలు



ముందడుగు పశ్చిమబెంగాల్:
పశ్చిమబంగా ఛాత్ర సమాజ్ నాయకుడి బెయిల్‌ను వ్యతిరేకిస్తూ పశ్చిమబెంగాల్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై అత్యున్నత న్యాయస్థానం పెదవివిరిచింది. ఆందోళనలకు సంబంధించి కేవలం ఒకే వ్యక్తిని ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించింది.

ఈ సందర్భంగా బెంగాల్ ప్రభుత్వానికి ధర్మాసనం పలు ప్రశ్నలు సంధించింది. "ఎంతో మంది ఆందోళనలు చేస్తే.. కేవలం ఈ వ్యక్తినే ఎందుకు అరెస్టు చేశారు?" అని ప్రశ్నించింది. దీనికి ప్రభుత్వం బదులిస్తూ.. ర్యాలీకి పిలుపునిచ్చిన వారిలో లాహిరి ఒకరని, నాడు జరిగిన ఘర్షణల కారణంగా 41 మంది పోలీసులు గాయపడ్డారని తెలిపింది. దీంతో ధర్మాసనం స్పందిస్తూ.. "అంటే ఈ ఒక్క వ్యక్తే 41 మందిని గాయపర్చారని మీరు చెబుతున్నారా?' అని ఆగ్రహించింది. ఈ పిటిషన్‌ను విచారణ అర్హత లేదంటూ కొట్టివేసింది.

కోల్‌కతాలో ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో చోటుచేసుకున్న ఈ అత్యాచార ఘటనపై బెంగాల్‌లో గత కొన్ని రోజులుగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆందోళనలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడంపై ఇటీవల సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్నవారిపై అధికారం ప్రదర్శించాలనుకోవద్దని దీదీ సర్కారును హెచ్చరించింది.

# 5,625 మంది ఖైదీలకు ఒక్క వైద్యుడు

## జైళ్లలో తీవ్రంగా వైద్యుల కొరత

### సామర్థ్యానికి మించిన ఖైదీలతో మధ్యప్రదేశ్ జైళ్లు



ముందడుగు మధ్యప్రదేశ్:
జైళ్లో వైద్యుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. మధ్యప్రదేశ్ జైళ్ల శాఖలో 72.4 శాతం వైద్యుల పోస్టులు ఖాళీగా ఉండగా వైద్య సిబ్బంది కొరత 47.4 శాతంగా ఉంది. దీంతో ఖైదీలు.. ముఖ్యంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపుడుతున్న వారు సకాలంలో వైద్యం అందక అవస్థలు పడుతున్నారు. దీన్ని అధిగమించేందుకు జైళ్ల శాఖ తాత్కాలిక ఏర్పాట్లపై ఆధారపడాల్సి వస్తోంది.

మధ్యప్రదేశ్‌లో ప్రస్తుతం 5,625 మంది ఖైదీలకు ఒక్క వైద్యుడు మాత్రమే ఉన్నాడు. దీంతో ఇక్కడ వైద్యుల కొరత ఏ మేరకు ఉందో అర్థమవుతోంది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 300 మంది ఖైదీలకు ఒక వైద్యుడు ఉండాలి. మరోవైపు సామర్థ్యానికి మించి ఖైదీలతో అక్కడి జైళ్లు కిక్కిరిసిపోయాయి. 28 వేల మంది ఖైదీలకు సరిపోయేలా జైళ్లు ఉంటే.. ప్రస్తుతం 45 వేల మందిని ఉంచారు.

2022లో 130 మంది ఖైదీలు మరణిస్తే వారిలో ఐదు మాత్రమే సహజ మరణాలు. మిగతా వారు సకాలంలో వైద్యం అందక మృతి చెందినవారే. ఈ ఏడాది జూన్‌లో జబల్‌పూర్ సెంట్రల్ జైలులో వారం వ్యవధిలో ముగ్గురు ఖైదీలు వైద్యం అందక మృతి చెందారు. జైళ్లలో వైద్యుల కొరత ఉందని జైళ్ల శాఖ డీసీ గోవింద్ ప్రతాప్ సింగ్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జైళ్లకు 58 వైద్యుల పోస్టులు మాత్రమే మంజూరయ్యాయన్నారు. ఎక్కువ మంది వైద్యులు వస్తే అందరికీ వైద్య సేవలు అందుతాయని ఆయన వివరించారు.

## సీఎం నిర్లక్ష్యంతోనే వేలాది మంది


# నిరాశ్రయులయ్యారు

### మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు

ముందడుగు తెలంగాణ:
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యంతో వేలాది మంది నిరాశ్రయులయ్యారని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. వరదల నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఆయన స్పందించారు. "రాష్ట్రానికి భారీ వర్ష సూచన ఉందని కేంద్రం ముందే అలర్ట్ చేసింది. అయినా ఎలాంటి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోలేదు. జరగాల్సిన నష్టం జరిగిన తర్వాత సమీక్షలు చేస్తే ఏం లాభం?వరదలొస్తే సాయం చేయకుండా ప్రతిపక్షం ఏం చేస్తుందని ప్రశ్నిస్తారా?"అని కేటీఆర్ విమర్శలు గుప్పించారు

#### రూ.25లక్షలు ఇవ్వాలి: హరీశ్‌రావు

వరదలొస్తే సాయం చేకుండా సీఎం తమపై బురద జల్లుతున్నారని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఖమ్మం వరద సహాయక చర్యల్లో మంత్రులు విఫలమయ్యారని ఆరోపించారు. వాతావరణశాఖ చెప్పినా ముందస్తు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు పరిహారం, ఖమ్మంలో నష్టపోయిన కుటుంబాలకు రూ.లక్ష చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# వరదల కారణంగా 481 రైళ్లు రద్దు

## మరో 152 రైళ్లు దారి మళ్లింపు



ముందడుగు సికింద్రాబాద్:
తెలుగు రాష్ట్రాల్లో వర్షా లు, వరదల కారణంగా 481 రైళ్లు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. మరో 152 రైళ్లు దారి మళ్లించామని, 13 రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు పేర్కొంది. కాజీపేట-డోర్నకల్, డోర్నకల్-విజయవాడ, విజయవాడ-గుంటూరు, గుంటూరు-విజయవాడ, విజయవాడ-డోర్నకల్, డోర్నకల్-కాజీపేట, సికింద్రాబాద్-సిర్‌పూర్ కాగజ్‌నగర్, సికింద్రాబాద్-షాలిమర్ తదితర రైళ్లను రద్దు చేసినట్లు తెలిపింది. కేసముద్రం, ఇంటికన్నె, తాళ్లపూసలపల్లి మార్గంలో ధ్వంసమైన రైల్వేట్రాక్‌కు శరవేగంగా మరమ్మతులు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైల్వేట్రాక్ మరమ్మతు పనులకు వరద ప్రవాహం ఆటకంగా మారిందని, అయినా దాదాపు 500 మంది రైల్వే సిబ్బంది, కార్మికులు పనుల్లో నిమగ్నమయ్యారని చెప్పారు. మరమ్మతు పనుల్ని ద.మ.రైల్వే జీఎం అరుణ్‌కుమార్ పర్యవేక్షించారు. మంగళవారం ఉదయం వరకు రైళ్లు నడిపేలా చర్యలు తీసుకుంటున్నట్లు జీఎం తెలిపారు.

ముందడుగు
మంగళవారం, 03-09-2024, హైదరాబాద్


జస్వంత్ కుమార్


కరుణ

# నిజాయితీకి దక్కిన గౌరవం

## ▪యూత్ ఫర్ యాంటీకరప్షన్ సత్కారం

## ▪10 మంది నిజాయితీ అధికారులకు పురస్కారం

ముందడుగు హైదరాబాద్:

తెలంగాణ అగ్రికల్చర్ మాజీ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రవీణ్ రావు, జస్వంత్ కుమార్ అర్ అండ్ బి చీఫ్, ఎ. నాగేంద్ర రిటైర్డ్ జాయింట్ కలెక్టర్, డా. రామకిషన్ సూపరిండెంట్ జనరల్ ఆసుపత్రి మహబూబ్ నగర్, బుట్ల కరుణ అగ్రికల్చర్ ఏఓ, అమ్రేష్ కుమార్ రిటైర్ట్ ఏడీఏ, వై. శ్రీనివాస్ రావు, రిటైర్డ్ అసిస్టెంట్ సర్జన్ వెటర్నరీ డిపార్ట్ మెంట్, అశోక్ ఎడీఈ ఎలక్ట్రిసిటీ, జివిఎస్ ప్రసాద్ సెక్షన్ ఆఫీసర్ వినియోగదారుల పోరం సత్కరించారు. ఈ కార్యక్రమంలో అవార్డు ఎంపిక కమిటీ చైర్మన్ దన్నపనేని అశోక్ కుమార్, డా. స్రవంతి, డా. స్నిగ్ధ, గీతా నందు మీడియా కార్యదర్శి జయరాం, కొమటి రమేష్ బాబు, కొన్నె దేవేందర్, జి. హరిప్రకాశ్, వరికుప్పల గంగాధర్, బత్తిని రాజేశ్, చింతల రమేశ్, ఎం. విక్రమ్, సిహెచ్ ప్రేమ్, కొక్కుల ప్రశాంత్, సూర రాజేందర్, నాగేంద్ర, నియామత్ బాషా, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.


ప్రవీణ్ రావు. మాజీ వీసీ


డా. రామకిషన్


వై. శ్రీనువాస్ రావు


ఎ. నాగేంద్ర


అశోక్


జీవీఎస్ ప్రసాద్


అమ్రేష్ కుమార్

ముందడుగు
మంగళవారం,
03-09-2024,
హైదరాబాద్



# నిజాయితీపరుల సంఖ్య పెంచాలి

## ప్రజా ఉద్యమాలు తగ్గిపోతున్నాయి

### కళ్లముందు జరుగుతున్న అవినీతిని ప్రశ్నించండి

యూత్ ఫర్ యాంటీ కరప్షన్ నిజాయితీ అధికారుల సత్కారం

మాజీ సిబిఐ జెడి లక్ష్మినారాయణ, ఆకునూరి మురళి, ఆర్పీ పట్నాయక్

హైదరాబాద్:
తెలుగు రాష్ట్రాలలో గత పధ్నాలుగు సంవత్సరాలుగా సమాజంలో అవినీతి రహిత సమాజంగా పనిచేస్తున్న యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ప్రభుత్వ శాఖలలో పనిచేసిన, పనిచేస్తున్న నిజాయితీ అధికారుల ఆత్మీయ సత్కారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అదివారం హైదరాబాద్ బేగంపేట హరితప్లాజాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ పౌండర్ రాజేంద్ర పల్నాటి అధ్యక్షత వహించగా సిబిఐ మాజీ జెడి లక్ష్మినారాయణ, మాజీ ఐఎఎస్ ఆకునూరి మురళి, ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్, మాజీ ఎమ్మెల్యే బక్కిని నర్సింహులు హజరయ్యారు.

### రాజేంద్ర పల్నాటి. పౌండర్, యూత్ ఫర్ యాంటీ కరప్షన్..



సమాజంలో ఒక మంచి మార్పు కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఎప్పుడు ముందే ఉంటుంది. గతంలో నిజాయితీగా పనిచేసిన రాజకీయనాయకులను, నిజాయితీగా గ్రామ అభివృద్ధికి కోసం పనిచేసిన సర్పంచులను సత్కరించాం. నిజాయితీకి గుర్తింపు ఇచ్చినప్పడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని ఆలోచనతో సంస్థ ముందుకు నడుస్తోంది.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత మూడు, నాలుగు నెలల నుంచి నీతిగా, నిజాయితీగా పనిచేసిన అధికారుల వివరాలను సేకరించాం వారిని ఆత్మీయ సత్కారం పేరుతో సన్మానించాం.



### మాజీ సిబిఐ జెడీ లక్ష్మినారాయణ ప్రసంగం

వాళ్ల అమ్మనాన్నలు, గురువుల సత్కారం. రాజకీయాలు బాగుపడితే సమాజం బాగుపడుతోంది. ఎన్నికల సంస్కరణ, రాజకీయ సంస్కరణలు తీసుకురావాలి. అప్పడే అవినీతి నిర్మూలించవచ్చు. రాజకీయ ప్రక్షాళన కావాలి, ప్రజల ఆలోచన విధానం మార్చాలి. అధికారి ప్రవర్తన ఏలా ఉందో ప్రజలు చెప్పాలి. టెక్నాలజీని ఉపయోగించి బయటికి రావాలి. ప్రజా ఉద్యమాలను తీసుకొచ్చే వ్యక్తులు తగ్గిపోతున్నారు. ఉద్యోగుల ఎంపికలో రాజకీయ పైరవీలకు తావివ్వకుండా పారదర్శకంగా జరగాలి. నిజాయితీ అధికారులు మీ మీ పరిధిలో గొప్ప ప్రయత్నం చేశారు. నిజాయితీ అధికారుల సంతతి పెరగాలి. నిజాయితీ అనేది స్కూల్, ఇల్లు, దేవాలయంలో పెరగాలి.

### శివకుమార్. చంచల్‌గూడ జైలు సూపరిండెంటెంట్..



నిజాయితీ పరులు ఆత్మీయ సత్కారం మంచి కార్యక్రమం. మంచి సమాజం ఏర్పడాలంటే మంచి వ్యక్తులు కావాలి.. మంచి వ్యక్తులకు గుర్తింపు ఉండాలి.. ఆ గుర్తింపు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఇస్తోంది. సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ఆలోచించే విధంగా, వినూత్నంగా ఉన్నాయి.. కాకపోతే సంస్థ కార్యక్రమాలతో మరింత వేగంగా దూసుకుపోవాలి. సత్కారం పొందిన అధికారులందరిని నా ధన్యవాదాలు..

### ఆకునూరి మురళి ప్రసంగం



సమాజంలో అవినీతి జరుగుతుందని ప్రతి ఒక్కరి అంటుంటారు. కాని కళ్లముందు జరుగుతున్న అవినీతిని ప్రశ్నించడానికి మాత్రం ఎవరూ ముందుకు రావడం లేదు. ముందుగా కనబడిన అవినీతిని ప్రశ్నించండి. మంచిగా పనిచేస్తే రివార్డు ఇవ్వండి, తప్ప చేస్తే శిక్షించండి. ప్రభుత్వాలు ప్రతి సమాచారం ప్రజలకు అందుబాటులో ఉండాలి. మనకు తెలిసిన సమాచారం చెప్పడానికి వెనకడుగు వేద్దాం. మనకెందుకులే అనుకుంటారు. ఆ ఆలోచన మానుకొండి. ఇప్పడు దేశాన్ని మార్చడానికి 60సంవత్సరాలు యువకులు ముందుకు రావాలన్నారు. సమాజంలో మార్పు వచ్చే ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వాలు కూడా చేయాలన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు.

### ఆర్పీ పట్నాయక్, సంగీత దర్శకుడు..



గతంలో ఒకసారి ఇలాంటి కార్యక్రమం నిర్వహించారు. మళ్లీ ఇప్పడు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో ఎక్కడ నిజాయితీ పరులు ఉన్నారో వెతకడం కూడా చాలా కష్టమైన పని, ఎందుకంటే చాలా మంది తప్పలు చేస్తూనే, నిజాయితీగా ఉన్నట్టు నటిస్తారు. ప్రభుత్వాలు ఇచ్చే అవార్డులలో చాలా మంది అవార్డు తీసుకుంటారు, కొన్ని రోజులకే లంచం తీసుకుంటే పట్టుబడిన సంధర్బాలు ఉన్నాయి.. మీ అందరిని వెతకడం కోసం మా సంస్థ పెద్ద ప్రయోగమే చేసినట్లు తెలుస్తోంది.. ఇప్పటి సమాజంలో నిజాయితీగా గుర్తింపు తగ్గిపోతుంది. ఆ గుర్తింపు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఇవ్వడం చాలా గర్వకారణం.. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం సాగుతూ ఉండాలి..

### రాజకీయాల ప్రక్షాళన జరగాలి.. బక్కిని నర్సింహులు, మాజీ ఎమ్మెల్యే



అవినీతికి ప్రధాన బిందువు అంతా రాజకీయంలోనే ఉంది. రాజకీయాలలో ప్రక్షాళన జరగాలి. కొత్తవాళ్లకు, యువతరానికి మంచి అవకాశాలు ఇవ్వాలి. తన అనుభవంలో ఎన్నో ఉద్యమాలు చూశాను. తాను కూడా ఉద్యమాలు చేశాను. అవినీతి సొమ్ముతో బాగుపడ్డవారు ఎవరూ లేరు. అందుకే దేహం ఉన్నన్ని రోజులు మనిషి నీతిగా, నిజాయితీగా మరొకరికి స్ఫూర్తిగా ఉండాలి. ఒకరిని మోసం చేసినా, అవినీతిపరంగా ఇబ్బంది పెట్టినా తిప్పలు తప్పవు.

### రైతుల భవిష్యత్తు గురించి ఆలోచించాలి.. దన్నపునేని అశోక్ కుమార్



రైతుల భవిష్యత్తు అంధకారంగా మారుతోంది. పంట పండించే వారు రోజురోజుకు తగ్గిపోతున్నారు. రైతులకు ఇచ్చే ఎరువులలో కూడా కల్తీలు జరుగుతున్నాయి. అవినీతి అంటని మనిషి అన్నదాత ఒక్కరే, అందుకే అన్నదాతను కాపాడుకుందాం. రైతును బతికిద్దాం..